# సమయంలో అఖిల భారత కవయిత్రుల సదస్సు (AIPPCC 8th Convention)

## AIPC - 8వ సమావేశాలు - ఒక ఖరీదయిన అనుభవం

---

నవంబర్ 7, 8 మరియు 9 తారీఖుల్లో కర్ణాటక రాష్ట్రమండలి బీజాపూర్ వేదికన నిర్వహించబడింది.

ఆంధ్రప్రదేశ్ నుండి డా॥ డి.ఎల్. సుహాసిని, జ్వలిత హాజరయినారు. భారతదేశం నలుమూలల నుండి దాదాపు 550 మంది రచయిత్రులు, కవయిత్రులు హాజరైనారు.

మహిళలు మనసువిప్పి మాటాడుకోవటానికి, తమ కలాల ద్వారా జాలువారిన సాహితీ ఝురులను, తవ ం కవితాగళాలను మారుమ్రోగేలా చేయడానికి అనువైన వేదికను కల్పించిన ఘనత డా॥ లారీ ఆజాద్‌కు దక్కుతుం ది. గత ఎనిమిది సంవత్సరాలు వివిధ కార్యక్రమాలను పలుచోట్ల ఏఐపిసి తమ సమావేశాలను నిర్వహించినట్లు సభావేదికపై వివరించడం జరిగింది. గతంలో ఆంధ్రప్రదేశ్ నుండి అనేకమంది ప్రముఖ కవయిత్రులు, రచయిత్ర ులు చాలా చురుకుగా పాల్గొన్నట్లుగా సభలో చెప్పుకున్నారు. ఈసారి ఇద్దరు సభ్యులు మాత్రమే హాజరయినందుక ు సభా నిర్వాహకులు విచారం వ్యక్తపరిచారు.

బీజాపూర్ పట్టణం స్టేషన్ రోడ్‌లో ఉన్న కందగల్ హనమంత్రాయ రంగమందిర్ సభావేదికగా నిలిచింది. డా॥ సరస్వతి చిమ్మల్లి ఈ కార్యక్రమానికంతటికీ కన్వీనర్‌గా వ్యవహరించారు.

కర్ణాటక రాష్ట్ర చిన్న పరిశ్రమల మంత్రివర్యులు శ్రీ గోవింద కర్జోల్‌గారు సభను ప్రారంభించారు. ఏఐపి సి వ్యవస్థాపకులు డా॥ ఎం.ఏ. లారీ ఆజాద్, చైర్‌పర్సన్ శ్రీమతి రమణికాగుప్త, పార్లమెంట్ సభ్యులు శ్రీ బసన్న గౌడ, డిప్యూటీ కమీషనర్ బీజాపూర్ సి.ఎం. షిరోల్ మొదలైన వారి ప్రముఖుల సమక్షంలో 7-10-2008 ఉద యం 11 గంటలకు సభ ప్రారంభమైంది. వేదికను ఏర్పాటు చేసి విజయవంతంగా నిర్వహిస్తున్న లారీ ఆజాద్‌ను, కన్వీనర్‌గా వ్యవహరిస్తున్న సరస్వతీ చిమ్మల్లిని మెచ్చుకుంటు ఉపన్యసించి మహిళా సాహితీకారులకు ప్రత్యేక వేది క లభించినది దాన్ని సద్వినియోగపరుచుకోవాలని సలహాలిచ్చారు.

భోజనానంతరము మధ్యాహ్నం 2 గంటలకు దార్‌వాడ్ నుంచి వచ్చిన శ్రీమతి మాలతి పట్టంశెట్టి అధ్యక్ష తన బహు భాషా సాహితీ సమావేశం జరిగింది.

దీనిలో మాజీమంత్రిణి విమలాబాయి దేశ్‌ముఖ్ పాల్గొనగా వివిధ ప్రాంతాల నుండి వచ్చిన దాదాపు 20 మంది కవయిత్రులు, రచయిత్రులు వారి వారి భాషల ప్రాముఖత, ప్రాధాన్యతలను సాహితీ ప్రక్రియలను గురించి వివరించారు.

రెండవరోజు 08-11-08న ఉదయం 10 గంటలకు సభ ప్రారంభమైంది. ఈ సభకు గుల్బర్గ బసవ స మితి అధ్యక్షురాలు శ్రీమతి విలాసవతి ఖూబా అధ్యక్షత వహించగా పలువురి పుస్తకాలు ఆవిష్కరించబడ్డాయి. ఆంధ్ర ధ్రప్రదేశ్ నుండి 'జ్వలిత "మర్డర్ ప్రొలాంగేర్" అనే ఆంగ్ల అనువాద కవితా సంపుటి విడుదల చేసారు.

తరువాత 12 గంటల నుండి ఉర్దూ హిందీ కావ్యధార నిర్వహించబడింది. ఇందులో పలువురు హిందీ ఉర్దూ కవయిత్రులు పాల్గొని తమ కవితలను వినిపించారు. డా॥ సంధ్యా మారియం, ధామన్‌నుండి, సారోమంగ

ల్ గుల్బర్గా నుండి, డా॥ సరోజినా చౌహాన్ హుబ్లీ నుండి ముంబాయి నుండి డా॥ రేఖా మొదలయిన వారు తమ కవితల ద్వారా వారి మనోభావాలను వ్యక్తపరిచారు.

భోజనానంతర సభ ప్రత్యేకంగా కన్నడ కావ్యధార పేరుతో నిర్వహించబడింది. అత్యధిక కన్నడ కవయిత్రులు ఇందులో పాల్గొని కసిగా కన్నడ కవిత్వాన్ని వినిపించారు. తెలియని భాషే అయినా రెండు రోజుల నుండి వింటూ ఉండటంతో, చాలా వరకు తెలుగును పోలినదయి ఉండటం వల్ల అర్థం చేసుకోగలం అని చెప్పవచ్చు.

సాయంత్రం అవార్డుల ప్రధానోత్సవం జరిగింది. ఆంధ్రప్రదేశ్ నుండి నెల్లూరు జిల్లాకు చెందిన డా॥ డి. ఎల్. సుహాసినికి కస్తూరిబా సాహితీ అవార్డు లభించింది. మూడువేల రూపాయల చెక్కుతో పాటు దుశ్శాలువాతో సన్మానించారు. దేశవ్యాప్తంగా ఏఐపిసి తరపున పదునాలుగు అవార్డులు, సులభ సాహితీ అకాడమీ తరపున తొమ్మిది అవార్డులు ప్రత్యేక ఏఐపిసి అవార్డులు పదముగ్గురికి వెయ్యి రూపాయల చొప్పున అందజేశారు. వీరుకాక మరో పదముగ్గురికి ప్రత్యేక ఏఐపిసి పురస్కారాలతో సన్మానించారు.

మూడవ రోజు అవార్డు గ్రహీతలను స్థానిక మంత్రిణి గ్రామీణ వికాస పంచాయతీరాజ్ శాఖ మంత్రి శ్రీమతి శోభా కరణ్‌దాస్ సన్మానించి చెక్కులు, మెమొంటోలు అందజేశారు. (కాకపోతే మంత్రిగారు మూడుగంటలు ఆలస్యంగా వచ్చినా బిక్కచచ్చి సహనాన్ని చావనీయకుండా చూశారంతా).

మూడవ రోజు ఉదయం పది గంటలకు "దక్షిణ భారతదేశ భాషల సమ్మేళనం" జరిగింది. సుదీర్ఘమయిన 5 గంటలు విరామం లేకుండా సాగింది. తదనంతరం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. చైర్‌పర్సన్‌గా ఇందిరా గోస్వామి(అస్సామ్), వైస్‌చైర్మన్‌గా విజయలక్ష్మీ కోసగీ కర్నాటక సునందా హన్రావ్, కర్ణాటక వసంతి మేరు, ప్రభాకుమారి ప్రధాన కార్యదర్శి –సరస్వతీ చిమ్మల్లి, ట్రెజరర్ – ప్రభాశర్మ ఢిల్లీ, పి.ఆర్.వో.గా డా॥ సంధ్యా మారియా కాగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్‌గా జ్వలిత (ఖమ్మం)ను నియమించడం జరిగింది.

మూడు రోజుల సాహితీ సమరాంగణంలో భ్రూణహత్యలపై ఎక్కువ కవితలు వినిపించినా దాదాపు అన్ని సమస్యలను స్పృజించారు.

విలాసవతి దేశ్‌ముఖ్ మాట్లాడుతూ మహిళల పాత్ర ఎంతో ఉన్నతమైనది. అది కుటుంబమైనా, సమాజమైనా ఎంతో బాధ్యతతో కూడినది. మహిళల సలహాలకు ప్రాధాన్యత నివ్వడం లేదని అన్నారు.

నాటి ఝాన్సీరాణి, రుద్రమదేవి, నిన్నటి విజయలక్ష్మీ పండిట్, ఇందిరాగాంధీ, నేటి కిరణ్‌బేడి, కల్పనా చావ్లాల మనకు ఆదర్శం అన్నారు.

డా॥ శైలశోపాధ్యాయ్ మాట్లాడుతూ మహిళ స్వేచ్ఛకు తాళం వేసి తాళం చెవిని పవిటచెంగున కట్టారు. మహిళలేమో స్వేచ్ఛకోసం ప్రపంచమంతా వెతుకుతున్నారు. వారి మనసులోనే ఉంది గ్రహించడం లేదని అన్నారు. సేవా సంపన్నతలో మదర్ థెరిస్సా, మేధాపాట్కర్ ఆదర్శం అన్నారు.

పురుషులతో సమానంగా ఎవరెస్టునధిరోహించారు. ఇంగ్లీష్ ఛానల్ ఈదారు, ఆకాశంలో తమవంతు సాధించారు, స్త్రీ అబల కాదు సబల అన్నారు.

డా॥ సంధ్య మారియా తన కవితలో మహిళ జీవితమంతా తెగిన గాలిపటంలా తండ్రి ఇంట్లో, భర్త ఇంట్లో, కుమారుని ఇంట్లో ఉంటుంది. స్వంత ఇల్లులేని పరాధీన అన్నారు.

డా॥ సునందా మోడిగ తన కవితలో యశోధర గురించి ప్రస్తావిస్తూ రాజ్యత్యాగం చేసిన బుద్ధుని ఆపలేను, అతని వలె పుత్రుని బాధ్యత వదలి వెళ్ళలేను అంటూ మహిళల బాధ్యతల గురించి చెప్పారు.

డా॥ నీలా గంగాధర్ దాదాపు వంద పుస్తకాలను ప్రచురించిన వీరు మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లోను, అన్ని వృత్తుల్లో ఉన్నారు. అయినా కన్నీరే కాదు రక్తాన్ని ధారపోయవలసి వస్తోంది అన్నారు.

షాకీరా ముల్లా సాహెబ్ పాకిస్తాన్ నుండి వచ్చారు. ఆమె తమ కవితలో దందేపదందె, చందేపె చందే అని చందా వసూళ్ళ భయంకర స్థితిని కంటికి కట్టినట్టు చెప్పారు తమ సుదీర్ఘ కవితలో.

నూతన్ శేఖర్ గోవా నుండి "బియ్యం పొయ్యి మీద ఉడుకుతూనే ఉన్నాయి" అంటూ "అత్యాచారాలు జరుగుతున్నాయి" ఆపలేక పోతున్నాం అంటూ ఆవేదన వ్యక్తపరిచారు.

ఇందుమతి అమ్మంజి - యాద్ అయి. ఓ దిన్ అంటూ తన బాల్యం తన బిడ్డ బాల్యం మారని కాలం దొరకని భద్రత గురించి ప్రస్తావించారు.

కలకత్తా నుండి వచ్చిన రెహనా నవాబ్ గజల్స్ సభకు హైలెట్ అని చెప్పవచ్చు.

శ్రీమతి శశికళ వీరయ్యస్వామి - కవి అనే పదం చాలు కవయిత్రి అవసరం లేదు. ఈ మూడు రోజులు ఆకాశం, నేను, ఖడ్గమృగం - సాహిత్యం - ఋణం - సంస్కారం - సరస్వతి - కవిత - కత్తి ఒకటే అన్నారు. కత్తివేటు తప్పవచ్చుగాని కవిత వదలిపెట్టగూడదు అన్నారు.

జ్వలిత మాట్లాడుతూ సభాస్థాపన నిర్వహణ ఏ ఉద్దేశ్యంతో అయితే జరిగిందని చెప్తున్నారో ఆ ఉద్దేశ్యం పూర్తవుతుందా అనే ప్రశ్నను లేవనెత్తారు. మహిళలకు వేదిక అవసరమే అది మహిళను అగౌరవపరచకుండా నిర్వహించినప్పుడు మాత్రమే అది సంపూర్ణమవుతుంది. చిన్న చిన్న విషయాలకే మహిళను విమర్శిస్తూ, విసుక్కుంటూ, అవమానపరిచినప్పుడు ఆ సభలకు అర్థం లేదు అన్నారు. "తీగలు తెగిపోతున్నాయి" అనే కవిత చదివారు.

చివరగా సంస్థ వ్యవస్థాపకులు డా॥ లారీ ఆజాద్ మాట్లాడుతూ ప్రతి స్త్రీలో వయసుతో సంబంధం లేకుండా అందరిలో మాతృ భావనకు సందర్శిస్తానని, మహిళల కోసం తనకు చేతనయినది చేస్తున్నానని, అర్జునునికి పక్షి కన్ను మాత్రమే కనిపించినట్లు నాకు నా కర్తవ్యమే కనిపిస్తుంది. మరొకటి కనిపించదన్నారు.

మహిళల కోసం కృషి చేస్తున్న ఈ సభ గురించి విస్తృత ప్రచారం చెయ్యమని వచ్చే మార్చిలో ఢిల్లీలో నిరవ్వహించే సభకు ఇంకా ఎక్కువ మంది హాజరై విజయవంతం చెయ్యాలని కోరారు. ఏఐపిసి దశాబ్దోత్సవం నిర్వహణలో భాగంగా 2009లో రెండుసార్లు కాన్ఫరెన్స్ జరుగుతాయని ఎక్కువమంది రచయిత్రులు, కవయిత్రులు, విమర్శకులు (మహిళలు) జీవిత సభ్యత్వాలు చేర్పించాలన్నారు. సంస్థ పతాకాన్ని, బ్యానర్‌ను సులభ్ అంతర్జాతీయ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులకు అందజేశారు. ఢిల్లీ తదుపరి సమావేశం జరుగుతుందని తీర్మానించారు.

మొత్తంమీద మూడురోజులు ఈ సభలు ఎంతో ఉత్సాహంగా, ప్రోత్సాహకంగా జరిగాయి. అనేక రకాల భాషల సాహిత్యాన్ని ఆస్వాదించే అవకాశం లభించింది. ఇందులో 8 సం॥ల బాలిక నుండి 80 సం॥ల మహిళలు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు.

సూచన : గతంలో పాల్గొన్న అనుభవజ్ఞులు కూడా మాకు మీ అనుభవాలు తెలియజేసి సహకరించాలని పత్రికాముఖంగా కోరుచున్నాను.

- తుంగతుర్తి జనార్ధన్‌రావు,

ఖమ్మం.